ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -84 పేజీలు - 08 వెల - 06/- ఆదివారం 6 జులై 2025

## సుంకాలపై ట్రంప్ సంతకం..

- 12 దేశాల దిగుమతులపై సుంకాల విధింపునకు ట్రంప్ ఆమోదం
- కొన్ని దేశాలపై 70 శాతం వరకు సుంకాలు విధించే అవకాశం
- అమెరికాతో ఫలించని భారత అధికారుల చర్చలు
- వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తుల విషయంలో ప్రతిష్టంభన



2లో

## ఆకస్మిక గుండెపోటు మరణాలకు ఏఐతో చెక్...

- అమెరికా పరిశోధకుల కీలక ఆవిష్కరణ
- ఎంఆర్ఐ స్కాన్లు, ఆరోగ్య రికార్డులతో రిస్క్ అంచనా
- ప్రస్తుత విధానాల కన్నా అత్యంత కచ్చితమైన ఫలితాలు



2లో

## నిఫా వైరస్ కలకలం...

- టీనేజ్ అమ్మాయి మృతి
- కేరళలో మళ్లీ విజృంభించిన నిఫా వైరస్
- మలప్పురంలో 18 ఏళ్ల యువతి మృతి
- మృతురాలికి చికిత్స అందించిన 43 మంది వైద్య సిబ్బందికి క్వారంటైన్



2లో

# అమరావతికి మరో 20 వేల ఎకరాలు...

## సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

- సీఎం చంద్రబాబు నివాసంలో ముగిసిన సీఆర్డీఏ 50వ సమావేశం
- రాజధానిలో అదనంగా 20,494 ఎకరాల భూ సమీకరణకు ఆమోదం
- హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు గ్రీన్ సిగ్నల్
- నగరంలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఓకే
- నిర్మాణ పనుల కోసం ఇసుక డ్రెడ్జింగ్‌కు సీఆర్డీఏకు అనుమతి
- గోపీచంద్ అకాడెమీ సహా 16 సంస్థలకు భూ కేటాయింపులు



విజయవాడ,**జులై 5 రిపబ్లిక్ న్యూస్:-** రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపిందిమిగతాది 2లో...



## ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు..

### గోయల్ గుండెలు బాదుకుంటారు: రాహుల్ గాంధీ

2లో

## ఆదాయ సమానత్వంలో భారత్ సత్తా...

### ప్రపంచంలోనే 4వ స్థానం!



2లో

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
- లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,**జులై 5 రిపబ్లిక్ న్యూస్:-** చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు.మిగతాది 2లో...



## ఆసుపత్రి నుంచి మాజీ సీఎం కేసీఆర్ డిశ్చార్జ్



- పూర్తిగా కోలుకున్న మాజీ సీఎం కేసీఆర్
- సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి శనివారం డిశ్చార్జ్
- ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించిన వైద్యులు
- చక్కెర, సోడియం స్థాయిలు అదుపులోకి వచ్చినట్లు స్పష్టం
- నందినగర్‌లోని నివాసానికి చేరుకున్న కేసీఆర్

హైదరాబాద్,**జులై 5 రిపబ్లిక్ న్యూస్:-**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్నారు. గురువారం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరిన ఆయన, ఈ రోజు సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం ఆయన నేరుగా నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ నెల 3వ తేదీన జ్వరంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరగడం, సోడియం స్థాయిలు పడిపోవడంతో కేసీఆర్‌ను కుటుంబసభ్యులు హుటాహుటిన యశోద ఆసుపత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు.

ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని యశోద ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆయన రక్తంలో చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి చేరాయని స్పష్టం చేశారు. జ్వరం కూడా తగ్గడంతో నిన్నటి నుంచే ఆయన ఉత్సాహంగా ఉన్నారని, పార్టీ నేతలతో కూడా మాట్లాడారని తెలిసింది. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడటంతో ఆయన్ను డిశ్చార్జ్ చేసేందుకు వైద్యులు అనుమతించారు.

## కృష్ణాకు జలకళ

- జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి లక్షా 20వేల క్యూసెక్కుల వరద
- శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ కు 67 వేల క్యూసెక్కుల నీరు
- శ్రీశైలంలో ప్రస్తుత నీటి మట్టం 873.90 అడుగులు



2లో

## రాష్ట్రాల మధ్య జీఎస్టీ సమాచారం పంచుకోవాలి

- రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో కీలక ప్రతిపాదన చేసిన పయ్యావుల కేశవ్
- జీఎస్టీపై ఢిల్లీలో జరిగిన ఆర్థిక మంత్రుల కమిటీ సమావేశం
- అనంతపురం నుంచి వర్చువల్‌గా పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్



2లో

# సుంకాలపై ట్రంప్ సంతకం..

**న్యూఢిల్లీ జులై 5 రిపబ్లిక్ న్యూస్:-**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. సుమారు 12 దేశాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై కొత్తగా సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన లేఖలపై ఆయన సంతకాలు చేశారు. దీంతో ఆ జాబితాలో భారత్ ఉందా లేదా అనే తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సుంకాల నుంచి మినహాయింపు పొందేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలు ఇంకా ఓ కొలిక్కి రాలేదు.ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. "నేను కొన్ని లేఖలపై సంతకాలు చేశాను. అవి సోమవారం వెల్లడవుతాయి. బహుశా 12 దేశాలకు వేర్వేరు మొత్తాల్లో డబ్బు, వేర్వేరు సుంకాలు ఉంటాయి" అని తెలిపారు. ఆయా దేశాల పేర్లను మాత్రం ఆయన సోమవారమే వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ఈ కొత్త సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రావచ్చని, కొన్ని దేశాలపై ఇది 70 శాతం వరకు కూడా ఉండే అవకాశం ఉందని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.మరోవైపు అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు వెళ్లిన భారత ఉన్నతస్థాయి అధికారుల బృందం చర్చలు ముగించుకుని వెనక్కి వచ్చింది. అమెరికా కోరుతున్న వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తుల మార్కెట్ ప్రవేశంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. భారత ప్రతినిధి బృందానికి ముఖ్య సంధానకర్త రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహించారు.జులై 9లోగా సుంకాల నుంచి మినహాయింపు పొందేందుకు ఇరు దేశాల మధ్య రాజకీయ స్థాయిలో చివరి నిమిషంలో ఒప్పందం కుదరవచ్చని ఇంకా ఆశలు మిగిలే ఉన్నాయి. అయితే, ఏ గడువుకూ లోబడి వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోమని భారత వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ ఇప్పటికే స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యత అని ఆయన తేల్చిచెప్పారు.
అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో విస్తృత మార్కెట్ కల్పించాలన్నది ప్రధాన అడ్డంకిగా మారింది. ఈ అంశం దేశంలోని చిన్న రైతుల జీవనోపాధితో ముడిపడి ఉండటంతో భారత్ దీనిని సున్నితమైన విషయంగా పరిగణిస్తోంది. అదే సమయంలో భారత్ నుంచి ఎగుమతయ్యే టెక్స్‌టైల్స్, లెదర్, పాదరక్షలు వంటి వాటిపై సుంకాల రాయితీలు కోరుతోంది. దీంతో జులై 9 గడువు సమీపిస్తున్న వేళ ఏం జరగనుందనేది ఆసక్తికరంగా మారింది.

# రాష్ట్రాల మధ్య జీఎస్టీ సమాచారం పంచుకోవాలి

## రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో కీలక ప్రతిపాదన చేసిన పయ్యావుల కేశవ్

**న్యూఢిల్లీ జులై 5 రిపబ్లిక్ న్యూస్:-**
జీఎస్టీ ఎగవేతలను సమర్థంగా అరికట్టేందుకు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమాచార మార్పిడి అత్యంత కీలకమని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. పన్ను ఎగవేతదారులను కట్టడి చేసేందుకు వీలుగా రాష్ట్రాల మధ్య జీఎస్టీ సమాచారాన్ని పంచుకోవాలని ఆయన కేంద్రానికి సూచించారు.దేశవ్యాప్తంగా జీఎస్టీ అమలు తీరు, ఎదురవుతున్న సవాళ్లపై చర్చించేందుకు వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల కమిటీ శుక్రవారం ఢిల్లీలో సమావేశమైంది. ఈ ఉన్నత స్థాయి సమావేశానికి మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం కలెక్టరేట్ నుంచి వర్చువల్ విధానంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక రాష్ట్రానికి చెందిన జీఎస్టీ వివరాలు ఇతర రాష్ట్రాలకు తెలిస్తే పన్ను ఎగవేతలను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ తరఫున ఈ విధానాన్ని బలంగా ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.అనంతరం, రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు, పన్ను ఎగవేతలను నిరోధించడానికి తీసుకుంటున్న చర్యలపై పయ్యావుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఏపీలో జీఎస్టీ అధికారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత యాప్ అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. దీని ద్వారా పన్ను ఎగవేతలను సమర్థంగా గుర్తిస్తున్నామని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.ద

# అమరావతికి మరో 20 వేల ఎకరాలు...

# సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)
. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు.
అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ-15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆకస్మిక గుండెపోటు మరణాలకు ఏఐతో చెక్...

న్యూఢిల్లీ జులై 5 రిపబ్లిక్ న్యూస్:-
ఆరోగ్యంగా ఉన్న యువత హఠాత్తుగా గుండె ఆగిపోయి ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి ఆకస్మిక మరణాలను ముందే పసిగట్టి, ప్రాణాలను కాపాడేందుకు అమెరికా పరిశోధకులు ఒక విప్లవాత్మక కృత్రిమ మేధ మోడల్‌ను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న వైద్య మార్గదర్శకాల కన్నా ఇది ఎంతో కచ్చితమైన ఫలితాలను అందిస్తూ వైద్య రంగంలో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు రూపొందించిన ఈ ఏఐ సిస్టమ్‌కు 'మార్స్' అని పేరు పెట్టారు. ఇది కార్డియాక్ ఎంఆర్ఐ చిత్రాలను, రోగి ఆరోగ్య రికార్డులను సమగ్రంగా విశ్లేషించి, గుండెలో దాగి ఉన్న ప్రమాద సంకేతాలను గుర్తిస్తుంది. ముఖ్యంగా వైద్యులకు సైతం గుర్తించడం కష్టంగా ఉండే గుండె కండరాల మచ్చల (స్కారింగ్) నమూనాలను ఇది డీప్ లెర్నింగ్ టెక్నాలజీతో విశ్లేషిస్తుంది.ఈ పరిశోధన వివరాలు 'నేచర్ కార్డియోవాస్కులర్ రీసెర్చ్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. జన్యుపరంగా వచ్చే 'హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి' అనే గుండె జబ్బు ఉన్నవారిపై ఈ అధ్యయనం దృష్టి సారించింది. ప్రస్తుతం అమెరికా, ఐరోపాలో అనుసరిస్తున్న వైద్య మార్గదర్శకాలతో ప్రమాదాన్ని అంచనా వేయడంలో కచ్చితత్వం కేవలం 50 శాతంగా ఉంది. అయితే, 'మార్స్' మోడల్ ఏకంగా 89 శాతం కచ్చితత్వం చూపించింది. 40 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు వారిలో ఈ కచ్చితత్వం 93 శాతంగా ఉండటం విశేషం."ప్రస్తుత విధానాల వల్ల కొందరు యువత ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు అనవసరంగా డీఫిబ్రిలేటర్లతో జీవించాల్సి వస్తోంది. మా ఏఐ మోడల్ ద్వారా ఎవరికి ఎక్కువ ముప్పు ఉందో అత్యంత కచ్చితత్వంతో చెప్పగలం" అని సీనియర్ పరిశోధకురాలు నటాలియా ట్రయానోవా తెలిపారు. "ప్రస్తుత అల్గారిథమ్‌లతో పోలిస్తే ఈ ఏఐ మోడల్ మా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. ఇది వైద్య సంరక్షణలో మార్పు తీసుకురాగలదు" అని కార్డియాలజిస్ట్ జోనాథన్ క్రిస్పిన్ అన్నారు. ఈ మోడల్‌ను మరింత మంది రోగులపై పరీక్షించి, ఇతర గుండె జబ్బులకు కూడా విస్తరించాలని పరిశోధకుల బృందం యోచిస్తోంది.

# ఆదాయ సమానత్వంలో భారత్ సత్తా...

## ప్రపంచంలోనే 4వ స్థానం!

**న్యూఢిల్లీ జులై 5 రిపబ్లిక్ న్యూస్:-**
ఆదాయ సమానత్వం విషయంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక ఆదర్శవంతమైన దేశంగా నిలుస్తోంది. ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఆదాయ పంపిణీలో అసమానతలను కొలిచే 'గిని సూచీ'లో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించి, ప్రపంచంలోనే 4వ స్థానంలో నిలిచింది. స్లోవాక్ రిపబ్లిక్, స్లోవేనియా, బెలారస్ మాత్రమే భారత్ కంటే ముందున్నాయి. అమెరికా, చైనాతో పాటు జీ7, జీ20 కూటమిలోని అన్ని అగ్ర దేశాలను భారత్ వెనక్కి నెట్టడం విశేషం.

ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, భారత్ 'గిని సూచీ' స్కోరు 25.5గా నమోదైంది. ఇదే సమయంలో చైనా (35.7), అమెరికా (41.8) వంటి దేశాలు భారత్ కంటే చాలా వెనుకబడి ఉన్నాయి. 2011లో




28.8గా ఉన్న 'గిని' స్కోరు ఇప్పుడు గణనీయంగా మెరుగుపడటం, దేశ ఆర్థిక ప్రగతి ఫలాలు ప్రజలందరికీ సమానంగా అందుతున్నాయనడానికి నిదర్శనమని సాంఘిక సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ ఘనత వెనుక దేశంలో పేదరికాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న స్థిరమైన విధానాలే ప్రధాన కారణమని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో స్పష్టం చేసింది. 2011 నుంచి 2023 మధ్య కాలంలో దేశంలో సుమారు 17.1 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపింది. ఇదే సమయంలో, రోజుకు 2.15 డాలర్ల ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకుంటే, దేశంలో పేదరికపు రేటు 16.2 శాతం నుంచి కేవలం 2.3 శాతానికి పడిపోయింది.ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ద్వారా 55 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) సేవలు అందించడం వంటి కార్యక్రమాలు ఈ మార్పునకు దోహదపడ్డాయి. డీబీటీ ద్వారా మార్చి 2023 నాటికి రూ.3.48 లక్షల కోట్లు ఆదా అయినట్లు నివేదిక వెల్లడించింది. వీటితో పాటు, ఆయుష్మాన్ భారత్ కింద 41 కోట్ల మందికి ఆరోగ్య రక్షణ, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించడం వంటి పథకాలు కూడా ఆదాయ సమానత్వాన్ని పెంచడంలో

# నిఫా వైరస్ కలకలం...

**న్యూఢిల్లీ జులై 5 రిపబ్లిక్ న్యూస్:-**
కేరళలో ప్రాణాంతక నిఫా వైరస్ మళ్లీ కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఓ యువతి మృతి చెందింది. మరొకరు చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కీలక జిల్లాల్లో హైఅలర్ట్ ప్రకటించింది.
వివరాల్లోకి వెళితే, మలప్పురం జిల్లాకు చెందిన 18 ఏళ్ల ఇంటర్ విద్యార్థిని నిఫా బారిన పడి జులై 1న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందింది. తీవ్రమైన జ్వరం, వాంతులతో బాధపడుతున్న ఆమెను కొట్టక్కల్‌లోని ఆసుపత్రికి తీసుకురాగా, అప్పటికే బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదే సమయంలో, పాలక్కాడ్‌కు చెందిన 39 ఏళ్ల మహిళ కూడా ఇదే వైరస్‌తో బాధపడుతున్నట్లు తేలింది. వీరిద్దరి నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపగా, నిఫా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది.ఈ పరిణామంతో కేరళ ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగింది. ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్.. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో హైఅలర్ట్ జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ముందుజాగ్రత్త చర్యగా, మరణించిన యువతికి చికిత్స అందించిన 43 మంది ఆరోగ్య సిబ్బందిని క్వారంటైన్‌లో ఉంచారు.నిఫా అనేది జంతువుల నుంచి, ముఖ్యంగా గబ్బిలాలు, పందుల ద్వారా మనుషులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఇది సోకిన వారిలో తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులతో పాటు మెదడువాపు (ఎన్‌సెఫలైటిస్) లేదా తీవ్ర శ్వాసకోశ సమస్యలకు దారితీస్తుంది. దీనికి నిర్దిష్టమైన చికిత్స లేకపోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల్లో ఒకటిగా పరిగణిస్తోంది.

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు..

## గోయల్ గుండెలు బాదుకుంటారు: రాహుల్ గాంధీ

అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని, ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు. తన మాటలను రాసిపెట్టుకోవాలంటూ సవాల్ విసిరారు.మూడు నెలల క్రితం భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సుంకాల సస్పెన్షన్ గడువు జులై 9తో ముగియనుండటంతో ఆలోగా ఓ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఈ విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠమైన విధానాలను అనుసరిస్తోందని స్పష్టం చేశారు. గడువులను చూసి కీలక ఒప్పందాలపై తొందరపడబోమని, ఇరు దేశాలకూ ప్రయోజనం చేకూరితేనే ముందుకెళ్తామని ఆయన తెలిపారు.ఈ ఒప్పందంలో భాగంగా వస్త్రాలు, ఆభరణాలు, రొయ్యలు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తులపై సుంకాల మినహాయింపును భారత్ కోరుతోంది. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక వస్తువులు, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అయితే, పాడి, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తే దేశీయ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళనల నేపథ్యంలో ఆ డిమాండ్లకు భారత్ అంగీకరించడం లేదు. ఇప్పటికే చర్చల నిమిత్తం అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగిరావడంతో జులై 9లోగా ఓ మధ్యంతర ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.



# కృష్ణాకు జలకళ

- **జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి లక్షా 20వేల క్యూసెక్కుల వరద**
- **శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ కు 67 వేల క్యూసెక్కుల నీరు**
- **శ్రీశైలంలో ప్రస్తుత నీటి మట్టం 873.90 అడుగులు**

విజయవాడ,**జులై 5 రిపబ్లిక్ న్యూస్:-**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం అధికమైంది. జూరాల ప్రాజెక్టు నుంచి 1 లక్షా 20 వేల క్యూసెక్కుల వరద శ్రీశైలం జలాశయానికి చేరుకుంటోంది. శ్రీశైలం నుంచి 67 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35 వేల క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31 వేల క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్‌కు అధికారులు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం గరిష్ఠ స్థాయి 885 అడుగులు కాగా, ప్రస్తుతం 873.90 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 172.66 టీఎంసీలకు చేరుకుంది.

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

(మొదటి పేజీ తరువాయి)
ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని పక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం
కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

# పాములపాడులో ఘనంగా 103వ అంతర్జాతీయ సహకార వారోత్సవాలు

**పాములపాడు జులై 5 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు లోని, ఆంధ్ర ప్రగతి రైతు సేవ సహకార సంఘం(ఎఫ్ ఎస్ సి ఎస్) సీఈవో- లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా 103వ అంతర్జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకారఅధికారి ఎన్.రామాంజనేయులు, సబ్ డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్, పాములపాడు ఎఫ్ ఎస్ సి ఎస్ అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ పి.శివరామకృష్ణ, ఆత్మకూరు బ్రాంచ్ మేనేజరు ఎస్.రసూల్ లు ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. మొదట గా జిల్లా సహకార అధికారి సహకార జెండాను ఆవిష్కరించడం జరిగింది. మరియు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. తర్వాత సభను ఉద్దేశించి జిల్లా సహకార అధికారి మరియు సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ మరియు బ్రాంచ్ మేనేజర్ లు మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు చేసినటువంటి సేవల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా హైస్కూల్ నందు రైతు సేవలో సహకార సంఘాల పాత్ర వ్యాస రచన పోటీలలో గెలుపొందిన కేజీబీ విద్యార్థులకుబహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, జేఏ.ఖాదర్ భాషా పాములపాడు ఎఫ్ ఎస్ సి ఎస్ సీఈవో లక్ష్మణ్ నాయక్, సిబ్బంది శ్రీనివాసులు, అశోక్ , ముర్తుజావలి, ఆత్మకూరు, వేంపెంట, మద్దూరు, వెలుగోడు సహకార సంఘాల సీఈవోలు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ, కౌలు రైతు సంఘాల నాయకులు డి.స్వామన్న, టీ.వెంకటేశ్వరరావు, మరియు రైతులు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు పాల్గొనడం జరిగింది.







# భాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం






**కర్నూలు ప్రతినిధి జూలై 5 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు బాలాజీ నగర్ భాష్యం పాఠశాల ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.భాష్యం పాఠశాల చైర్మన్ రామకృష్ణ,సీఈఓ అనిల్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ కుసుమ, హెడ్ మాస్టర్ సఖ్యత ఆధ్వర్యంలో భాష్యం పాఠశాల నుంచి ఏపీ ఎస్పీ రెండవ బెటాలియన్
వరకు విద్యార్థులు ర్యాలీ చేశారు. ఏపీ ఎస్పీ రెండవ బెటాలియన్ ఆవరణలో డిఎస్పీ మహబూబ్ బాష ముఖ్య అతిథిగా మొక్కలు నాటారు. ఈసందర్భంగా చెట్ల యొక్క ఉపయోగాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏపీ ఎస్పీ రెండవ బెటాలియన్ డిఎస్పీ మహబూబ్ బాష, ప్రిన్సిపాల్ కుసుమ, హెడ్ మాస్టర్ సఖ్యత, బెటాలియన్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య




**పత్తికొండ, ప్రతినిధి జూలై 5 (రిపబ్లిక్ న్యూస్?)** విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శనివారం పత్తికొండలో చదువుల రామయ్య భవనం నుండి ర్యాలీ చేపట్టి నాలుగు స్తంభాల మండపం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసమే విద్యుత్ స్మార్ట్ మీటర్లను అమలు చేస్తుందని విమర్శించారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించేందుకు పూనుకుంటే ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు తీవ్రంగా వ్యతిరేకించి స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేస్తామని చెప్పిన పెద్దమనిషి నేడు అధికారంలోకి వచ్చాక మోడీ ఒత్తిళ్లకు తలొగ్గి రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. బలవంతంగా స్మార్ట్ మీటర్లు బిగించేందుకు పూనుకుంటే సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. కూటమి నాయకులు ఎన్నికల ప్రచారంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని మాయమాటలు చెప్పి, అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన చేసిందేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నాలుగు పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై పెను భారం మోపడం జరిగిందన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కారుమంచి, జిల్లా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

**పీ4 తొలి సమావేశంలో రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్ -పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు పక్కా ప్రణాళికలు**
**మార్గదర్శి %-% బంగారు కుటుంబాల ఎంపిక వేగవంతం -2029 నాటికి 100% అర్హులందరికీ ఇళ్ళులు**

**కర్నూలు, ప్రతినిధి జులై 5 (రిపబ్లిక్ న్యూస్)**
పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి స్వర్ణాంధ్ర-పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్, పార్టనర్షిప్) తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.స్వర్ణాంధ్ర విజన్ -2047 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మార్గదర్శి %-% బంగారు కుటుంబాల ఎంపిక అర్హతలు పక్కాగా పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 2029 నాటికి నియోజకవర్గంలో 100% అర్హులందరికీ ఇళ్ళులు తప్పనిసరిగా ఉండాలని, అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల స్థితిగతులను పరిశీలించి, అవసరమైన ఆధునికీకరణ పనులను చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని, పాతబస్తీలో విచ్చలవిడిగా ఉన్న కరెంట్ తీగల సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రధాన రహదారుల వెంట గోడలను శుభ్రపరిచి పెయింటింగ్ వెయ్యాలని, మొక్కలు





నాటడం మరింత వేగవంతం చేయాలన్నారు. పార్కింగ్, వెండింగ్ జోన్ల ఏర్పాటు, పున్నమి రెస్టారెంట్ వెనుక ఖాళీ స్థలంలో వెండింగ్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు రహదారులపై ఆక్రమణలు తొలగించాలని, టిడ్కో గృహాల అభివృద్ధికి శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వం రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. తొలి సమావేశంలో పీ4 అమలు, ప్రధాన సమస్యల పరిష్కారం, అనేక అంశాలపై చర్చించామని వెల్లడించారు. భవిష్యత్తులో పేదరికం లేని సమాజాన్ని నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా తాను ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పీ4 ద్వారా సంక్షేమ పథకాల కోత ఉండదని, ఇది సంక్షేమానికి అదనమని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం, నిరంతర గైడెన్స్ ఇవ్వడం వంటివి మార్గదర్శులు బాధ్యత తీసుకుంటారన్నారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు ఇబ్బందులు





**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 5)**ఓర్వకల్లు కేంద్రంలో ఆర్టీసీ బస్సులు సాయంకాలం 7:30 నిమిషాలు దాటిన తర్వాత బస్సులు బస్టాండ్ లో ఆగడం లేదు కర్నూలు పోయే వాళ్లకు నంద్యాల బనగానపల్లె పోయే వాళ్లకు ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు దీనిపై ప్రభుత్వము బైపాస్ ను పోయే బస్సులు ఓర్వకల్లు కేంద్రంలో కింద వెళ్లవలసిందిగా ప్రయాణికులు కోరడం జరుగుతుంది. దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకొని బస్సులు కింద వెళ్లవలసిందిగా ప్రయాణికులు కోరడం జరిగింది

# ఉయ్యాలవాడ గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ శబరి

**ఓర్వకలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 5)**
నంద్యాల పార్లమెంట్ ఎంపీ శబరి జూలై 6 తేదీ అనగా ఆదివారం సాయంకాలం 4:00 గంటలకి సూపరి పాలనే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఆదివారం సాయంత్రం డోర్ టు డోర్ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ శబరి పాల్గొంటారు ఉయ్యాలవాడ గ్రామంలో ప్రజలు టిడిపి కార్యకర్తలు మరియు ఓర్వకల్లు మండలం లోని కూటమి కార్యకర్తలు అభిమానులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తమ్ముడు బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అన్న అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది కర్నూలు జిల్లా నారా లోకేష్ యువసేన ఫౌండేషన్ అధ్యక్షులు కే శివ, నారాయణ, మరియు బైరెడ్డి అభిమానులు జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది



# కడప నత్తం గ్రామంలో ఘనంగా మొహరం వేడుకలు





**బైరెడ్డిపల్లి మండల ప్రతినిధి జూన్ 5 రిపబ్లిక్ న్యూస్!**కడపనత్తం గ్రామంలో మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి హిందూ ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా ఉల్లాసంగా కలిసి మెలిసి మొహరం వేడుకల్లో అగ్ని గుండం చుట్టూ తిరిగి యువతి యువకులు,కుల మతాలకు అతీతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు ఎలాంటి అవరోధాలు ఆటంకాలు కలగకుండా సంతోషంగా మొహరం వేడుకలు జరుపుకున్నారు.

# డిజిటల్ అరెస్టు మోసం పై వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### . జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 5)**
డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు వాట్సప్ / స్కైప్ ల ద్వారా వీడియో కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శనివారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.
ఈ మోసాల్లో మోసగాళ్లు పోలీసు అధికారుల పేరుతో కాల్ చేస్తూ, మీ పేరు మీద నేరం జరిగిందని, లేదా అంతర్జాతీయ ఛీటింగ్, డ్రగ్స్, మనీ లాండరింగ్ కేసులు నమోదయ్యాయని, బెదిరింపులకు పాల్పడుతూ వారు వీడియో కాల్ ద్వారా పోలీస్ యూనిఫాం ధరించి మాట్లాడతారన్నారు. ఫేక్ బ్యాడ్జ్‌లు చూపిస్తారు, నకిలీ ఐడీ, లు చూపిస్తూ నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తారన్నారు.

**మోసగాళ్లు ప్రజలను మోసం చేసే తీరు / విధానం .**

ఫోన్ లేదా వీడియో కాల్ చేస్తారు.
సిబిఐ, ఈడి, సైబర్ క్రైమ్ డివిజన్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో,లేదా ఇంటర్‌పోల్" వంటి కేంద్ర సంస్థల పేర్లు ఉపయోగిస్తారు.ఒక పర్సనల్ మొబైల్ నెంబర్ బ్యాంకు అకౌంట్ మీ పేరిట ఉందని చెబుతారు %-% అందులో



నేరపూరిత కార్యకలాపాలు జరిగాయని చెబుతారు.
వీడియో కాల్‌లో పోలీసు వేషధారణతో కనిపిస్తూ నకిలీ అరెస్ట్ వారెంట్ చూపిస్తారు.డిజిటల్ అరెస్ట్ లో మీరు ఈ వీడియో కాల్‌ను డిస్కనెక్ట్ చేయకుండా ఉండాలని, లేకపోతే అరెస్ట్ చేస్తామంటారు.
డబ్బు చెల్లించమని బెదిరిస్తారు.మీ ఖాతాల్లో ఉన్న మొత్తం ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేయాలని గట్టిగా ఒత్తిడి చేస్తారు.వాస్తవికంగా పోలీసు శాఖలు లేదా కేంద్ర ఏజెన్సీలువీడియో కాల్‌లో అరెస్టు లేదా విచారణ చేయవు.
ఎప్పుడూ దయచేసి వెరిఫై చేయని నంబర్ల నుండి వచ్చిన కాల్‌లకు వ్యక్తిగత వివరాలు (ఆధార్ పాన్ ఓటిపి బ్యాంక్ డీటెయిల్స్) చెప్పవద్దు.అనుమానం కలిగిన వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయండి లేదా %www.cyber-crime.gov.in% వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి. ఈ రకమైన మోసాల గురించి మీ కుటుంబ సభ్యులకు, మిత్రులకు తెలియజేయండి %-% ముఖ్యంగా వృద్ధులకు మరియు ఇంటి గృహిణులకు అవగాహన కలిగించండి.
మీరు ఎటువంటి నేరంలో పాలుపంచుకోకపోయినా, మీరు అమాయకుడైనా, ఈ మోసగాళ్ల బెదిరింపులకు భయపడి డబ్బులు పంపితే, మీరు మోసపోతారు. ఒక్కసారి డబ్బులు పంపిన తర్వాత వాటిని తిరిగి పొందడం చాలా కష్టమవుతుంది.
సైబర్ మోసాల నివేదిక కోసం హెల్ప్‌లైన్ నంబర్: 1930 ఫిర్యాదు కోసం వెబ్‌సైట్: www.cybercrime.gov.ఈ ఆధునిక కాలంలో టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో మోసగాళ్లు కూడా ఆ టెక్నాలజీని వినియోగించుకుంటున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, డిజిటల్ మోసాల బారిన పడకుండా, పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని, ఈ తరహా నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే 1930 కు లేదా నేషనల్ సైబరు క్రైం పోర్టల్లో https://cybercrime.gov.in/ కు ఫిర్యాదు చేయాలని జిల్లా ప్రజలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ కోరారు.

# కర్నూలు జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్

**కర్నూలు ప్రతినిధి జులై 5 (రిపబ్లిక్ న్యూస్)**
జాతీయలోక్ అదాలత్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలలో 12558 కేసులు పరిష్కారం అయ్యాయి. శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణలో నష్టపోయిన 55 మంది రైతుల వారసులకు 34,83,000/- రూపాయల నష్టపరిహారాన్ని జిల్లా జడ్జి చేతుల మీదుగా ఇప్పించడం జరిగినది. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ మొత్తం రెండు జిల్లాల్లో 22 బెంచీలను ఏర్పాటు చేసి 12558 కేసులను పరిష్కరించామని తెలిపారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు,




ఏసీబీ కోర్టు జిల్లా జడ్జి శ్రీవిద్య, 4 వ అదనపు జిల్లా లీలావతి, సిబిఐ కోర్టు జిల్లా జడ్జి శోభా రాణి, సీనియర్ సివిల్ జడ్జి దివాకర్ మరియు జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ, కర్నూల్ టౌన్ డిఎస్పి బాబు ప్రసాద్, కోర్టుమనిటరింగ్ సి ఐ. రామానాయుడు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, శాశ్వత లోక్ అదాలత్ జడ్జి వెంకట హరినాథ్, రిటైర్డ్ జిల్లా జడ్జి లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# వైభోగం శోభాయానం

## జగన్నాథ రథయాత్ర మహోత్సవం

### ఇస్కాన్ టెంపుల్ చైర్మన్ దామోదర గౌరంగ దాస్





**అనంతపురం, ప్రతినిధి, కల్చరల్, జులై 05, ( రిపబ్లిక్ న్యూస్ ) :** జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించారు.

జగన్నాథుని రథయాత్ర ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ, అనంతపురం నగరంలో చివరి రోజు జరిగిన రథయాత్రలో పాల్గొన్నట్లు సుమన్ తెలిపారు. పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. సాయంత్రం 8 గంటలకు సభా కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అనంతపురంలో జరిగే జగన్నాథ రథయాత్రలో అందరూ పాల్గొని జగన్నాథ రథయాత్రను దిగ్విజయం చేయాలని కోరారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో 47 సంవత్సరాలు ఉన్నానని, తెలుగులో 100 సినిమాలు హీరోగా, తమిళంలో హీరోగా 50 సినిమాలు , కన్నడలో హీరోగా 25 సినిమాలు , మొత్తం 800 సినిమాలు 11 భాషల్లో చేశానన్నారు. ఫిలిం ఇండస్ట్రీ సపోర్ట్ లేదు.అభిమానులు, దర్శకులు, నిర్మాతలు అవకాశాలు ఇచ్చిన వారందరికీ కృతజ్ఞలు తెలిపారు. అనంతరం జగన్నాథ రథయాత్రలో శనివారం సుమన్, తన మిత్రుడితో కలిసి పాల్గొన్నారు.





ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఇస్కాన్ టెంపుల్ చైర్మన్ దామోదర గౌరంగదాస్ అధ్యక్షతన నిర్వహించి నగరంలో సప్తగిరి సర్కిల్ ,పాత ఊరు, శ్రీకంఠం సర్కిల్ మీదుగా మహిళలు అందమైన రంగవల్లులు వేసి జగన్నాథుడికి స్వాగతం పలికారు. నగర వీధుల్లో కన్నుల పండుగలా కనువిందు చేసిన జగన్నాథుని రథయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. ముఖ్య అతిథులుగా హీరో సుమన్, తన మిత్రుడు పరచూరి నారాయణ గౌడ్ లు పాల్గొని రథయాత్రలో ఆ జగన్నాథుని కృపకు పాత్రులయ్యారు. ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రథయాత్రలో శ్రీకంఠం సర్కిల్ లో ప్రత్యేకించి చిన్నారులతో కలిసి మహిళలు కోలాటం పాటల నృత్యంతో భక్తులను ఆకట్టుకున్నారు. ఉత్సాహభరితమైన హరినామ సంకీర్తన, భక్తి సంగీతంతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో నృత్య కళాకారులు వారి కళా ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.అనంతరం ఉరుముల కళాకారులు, గురవయ్యలు వివిధ కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమాలు భక్తులను అలరింప చేశాయి. నగరవాసులు భారీగా ఈ వేడుకలో పాల్గొన్నారు. నగర వీధులలో సాగిన రథయాత్ర సూర్య నగర్ 80 ఫీట్ రోడ్ మీదుగా కూరగాయల మార్కెట్ నుండి శ్రీకంఠం సర్కిల్ మీదుగా సప్తగిరి సర్కిల్ లోని లలిత కళాపరిషత్ వద్ద రథయాత్ర ముగిసింది.

# భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ మరింత వేగవంతంగా చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, కలెక్టరేట్ జులై 05 ( రిపబ్లిక్ న్యూస్ ) :** కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం అహుడా పరిధిలోని అనంతపురము రూరల్ , బుక్కరాయసముద్రం మండల పంచాయితీ కార్యదర్శులు, ఈఓపిఆర్డీలు, డిఎల్పిఓలతో పంచాయితీల పరిధిలో ఆన్ లైన్ విధానంలో భవన నిర్మాణ అనుమతులు , అనధికారిక లే ఔట్ ల పై చర్యలు అనే అంశముపై జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ .. అహుడా పరిధిలోని గ్రామ పంచాయితీలలో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగవంతంగా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం యూ డి ఏ ల సహకారముతో ఆధునిక టెక్నాలజీ ఆధారంగా జూలై 2023 నుండి ఆన్ లైన్ సర్వీసు ప్రవేశపెట్టిందన్నారు. అన్ని గ్రామ పంచాయితీలలో ఆన్ లైన్ వ్యవస్థ ఉన్నప్పటికీ కొందరు పంచాయతీ కార్యదర్శులు, ఇప్పటికీ ఆఫ్ లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తున్నారని, అవి చట్టరీత్యా నేరమని అటువంటి అనుమతులు చెల్లవని తెలియజేశారు.అహుడా పరిధిలోని గ్రామ పంచాయతీలలో అన్ని అనుమతులు ఆన్ లైన్ లో మాత్రమే జారీచేయాలని, అందుకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే అహుడా వారికి తెలియజేయాలన్నారు. దీనికి స్పందిస్తూ కొందరు పంచాయతీ కార్యదర్శులు ఐ ఆర్ ఎస్ 2020



స్కీమ్ నందు అప్రూవ్ కాబడిన ఐ పి ఎల్ పి లే అవుట్లలోని ప్లాట్లలో భవన నిర్మాణ అనుమతులు పొందడం ఇబ్బందికరంగా వుందని, దీనిని వెంటనే పరిష్కరించాలని వైస్ చైర్పర్సన్ ని కోరారు. అలాగే ఎల్ ఆర్ ఎస్ 2020 స్కీమ్ లో రెగ్యులరైజ్ అవ్వడానికి ఆస్కారము వుండి, ఆ అవకాశాన్ని వుపయోగించలేక పోయిన లేఅవుట్లలోని ప్లాట్లలో భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి ఏదైనా పరిష్కారము చూపాలన్నారు.పై విషయంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ 2020 స్కీమ్ లో అప్రూవ్ కాబడిన ఐ పి ఎల్ పి లే అవుట్లలోని ప్లాట్లలో భవన నిర్మాణ అనుమతులు పొందేవిధంగా వచ్చేవారంలో ఆన్ లైన్ వ్యవస్థను అప్ డేట్ చేస్తామని తెలియజేశారు. అలాగే ఎల్ ఆర్ ఎస్ 2020 స్కీమ్ లో రెగ్యులరైజ్ అవ్వడానికి ఆస్కారము వున్న (31-08-2019 కి ముందు ప్లాట్ గా రిజిస్టర్ కాబడిన స్థలాలు) స్థలాలలో ప్రభుత్వం నిర్దేశించిన ఎల్ ఆర్ ఎస్ చార్జీలు , కంపౌండింగు చార్జీలు విధించి అనుమతులు జారీచేయుటకు మరియు గ్రామపంచాయతీల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచు నిమిత్తము అతి త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.వైస్-చైర్పర్సన్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.యం.యస్.నెం.03 తేది:09-01-2025 ద్వారా ఆంధ్ర ప్రదేశ్ భూ అభివృద్ధి (లేఔట్, సబ్ డివిజన్) నిబందనలు, 2017-సవరణలు జారీచేశారని తెలియజేశారు. అందులో భాగంగా గతములో నిర్దేశించిన 12 మీటర్లు (40 అడుగులు) కనీస లేఅవుట్ రోడ్డు వెడల్పు నిబంధనను సరళీకృతం చేస్తూ 9 మీటర్లు (30 అడుగులు) కు కుదించడమైనదన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అహుడాలో లెఔట్ అనుమతులు పొందవలెనని, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని రియల్టర్లు మరియు భూ యజమానులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మరియు లేఔట్ నిభందనలు సరళికృతం అయినప్పటికీ, అనధికారిక లేఅవుట్లు వేయుచూ ప్రజలను మభ్యపెడుతూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న రియల్టర్లు , భూ యజమానులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అహుడా సెక్రటరీ జి.రామక్రిష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కె.యం.డి.ఇషాక్ మరియు అహుడా ప్లానింగ్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఈఓపిఆర్డీలు, డిఎల్పిఓలు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.

# ఏడాదిన్నరలో బీటీపీకి కృష్ణా జలాలు

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, కళ్యాణదుర్గం, జులై 05 ,( రిపబ్లిక్ న్యూస్ ) :** కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు సాగునీరు అందించే భైరవాణితిప్ప ప్రాజెక్ట్ కు ఏడాదిన్నరలో కృష్ణాజలాలు తీసుకువస్తామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసా కల్పించారు. శనివారం బ్రహ్మసముద్రం మండలం వెస్ట్ కోడిపల్లి గ్రామం వద్ద బీటీపీ కాలవ పనుల పునః ప్రారంభ కార్యక్రమంలో వారు పాల్గొని హిటాచిలతో పనులకు శ్రీకారం చుట్టారు. బ్రహ్మసముద్రం మండలం వెస్ట్ కోడిపల్లి గ్రామం వద్ద శనివారం సాయంత్రం హంద్రీనీవా సుజల స్రవంతి - బిటిపి కాలువ పనులు పునఃప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ప్రభుత్వ విప్ మరియ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తోడ్పాటుతో వచ్చే



రెండున్నరేళ్లలో 60 కిలోమీటర్ల కాలువ పనులలో పూర్తిచేసి రైతాంగానికి నీళ్లు ఇస్తామని పునరుఘటించారు. 18 నెలల్లో సాధ్యంకాని బీటీపీ కాలువ పనులను సుసాధ్యం చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూపిస్తామని ప్రకటించారు. గత ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం మాయ మాటలు చెప్పి ఇక్కడ రైతాంగాన్ని మోసం చేసిందని, గంప మట్టి కూడా తీయకుండా రైతులకు పరిహారం అందించకుండా కాలయాపన చేయడంతో పనులు ఆగిపోయాయని గుర్తు చేశారు. ఇక్కడి రైతాంగాన్ని ఎన్నికల ముందు 114 చెరువులకు కృష్ణ జలాలు తీసుకువస్తామని నమ్మబలికామని అధికారం ఇచ్చారు కాబట్టి వారి కోరికలు తీర్చడానికి తమకు అవకాశం లభించిందని ఇందుకు ముఖ్యమంత్రి తోడ్పాటు ఇస్తున్నట్లు



గుర్తు చేశారు. సాగునీరు, తాగునీరు అందించడమే కాకుండా రహదారుల నిర్మాణం చేపట్టి, రెండు నియోజకవర్గాలను హార్టికల్చర్ హబ్ గా ఏర్పాటు చేయడం తమ ముందున్న లక్ష్యాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు కాలువ పనులకు భూములు కోల్పోయిన రైతులకు వచ్చే రెండు నెలల్లో పరిహారం కూడా అందించడానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. బంగారు పంటలు పండించే రైతాంగానికి తోడ్పాటుగా ఉంటూ నియోజకవర్గం ప్రజల దీవెనలు తమకు ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్డీఓ వసంతబాబు, ఆయా శాఖల అధికారులు, ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన కూడా

### ఈ నెంబర్లకు ఫోన్ చేసి, ఫిర్యాదు చేయవచ్చు

**:-సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు.**



**పాములపాడు జులై-5 రిపబ్లిక్ న్యూస్:-** దేశంలోని, పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన, లేక మోసం జరిగిన ఆయా కంపెనీల టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు %డ% వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మన భారతదేశంలోని పెట్రోల్ బంకుల్లో మంచి నీళ్లు లేకపోయినా, టాయిలెట్ వాడుకోవడానికి అవకాశం లేకపోయినా, శుభ్రం లేకపోయినా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మందులు లేకపోయినా, పెట్రోలు, డీజిల్ కల్తీ జరిగినా,పెట్రోల్, డీజిల్ కొలతలు తేడా వచ్చిన,పెట్రోల్ బంకుల్లో పనిచేసే సిబ్బంది దురుసుగా ప్రవర్తించినపెట్రోలు బంక్ యజమానిపై, సిబ్బందిపై ఫిర్యాదు చేయడానికి, పెట్రోలు సరఫరా చేసే సంస్థకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ క్రింది ఇండియన్ ఆయిల్-1800233355,భారత్ పెట్రోలియం-1800224344,హెచ్పిసిఎల్-18002333555,రిలయన్స్-18008919023 నెంబర్లకు ఫోన్ చేసి, ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.

## అసువులు బాసిన టిడిపి బూత్ కన్వీనర్ దర్జీ షఫీ ఉల్లా



మృతుడు షేఫీవుల ఫైల్ ఫోటో

**బండి ఆత్మకూరు, జులై 5, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూర్ మండలం, లింగాపురం గ్రామానికి చెందిన టిడిపి బూత్ కన్వీనర్, యువకుడు దర్జీ షఫీ ఉల్లా 32 అకాల మరణం టిడిపి శ్రేణులను కలచివేస్తుంది. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసే దర్జీ షఫీ ఉల్లా గత ఐదు రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యారు. ఈ క్రమంలో కుటుంబీకులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నప్పటికీ కోలుకోలేక శనివారం రాత్రి హాస్పిటల్లోనే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకులతో పాటు మండల టిడిపి నాయకులు ఆయన మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపించు కోవడం కోసం షఫీ ఉల్లా అహర్నిశలు పాటు పడ్డారని టిడిపి నాయకులు తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత వరకు వాటిని పరిష్కరించే వారిని కొనియాడారు. అలాంటి యువకుడు ఈరోజు అకాల మరణం చెందడం ఎంతో బాధ కలిగించిందని టిడిపి నాయకులు బాధ తప్ప హృదయాలతో తెలిపారు.

## విద్యార్థులను వలసలు నివారించేందుకు బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**మంత్రాలయం జూలై6(రిపబ్లిక్ న్యూస్):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పరిశ్రమలు,వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ మరియు మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ అక్షరాస్యతలో వెనుకబడిన కోసిగి మండలానికి బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలని అలాగే డ్రాప్ అవుట్ అవుతున్న మహిళ విద్యార్థుల కోసం బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలని, విద్యాభివృద్ధి కోసం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పరిశ్రమలు,వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ మరియు మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ని కోరడం జరిగిందని అన్నారు స్పందించినపరిశ్రమలు,వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ మరియు మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి బాలికల విద్యార్థులకు జ్యోతిరావు పూలే బాలికల గురుకుల హాస్టల్ కోసం కృషి చేస్తామని ఏఐఎస్ఎఫ్ నాయకులకు తెలిపారుఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు పురుషోత్తం మండల సహాయ కార్యదర్శి మల్లికార్జున మండల నాయకులు జానీ గురు స్వామి ఈరన్న తదితరులు పాల్గొన్నారు



## నంద్యాల లో ఘణంగా నిర్వహించిన పెద్ద సర్గత్ మొహరం వేడుకలు..





**నంద్యాల.జులై..05 (రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలో ఘణంగా పీర్ల పెద్ద సర్గత్ మొహరం వేడుకలు నిర్వహించారు.ముస్లీం సోదరులు వీరుల త్యాగాలకు ప్రతీకగా తమకు మొహరం నెల నూతన సంవత్సరంగా భావిస్తారు.పట్టణంలోని స్థానిక నీలివీథిలో కొలువుదీరిన తల్లి పీరు(బీ ఫాతీమా) వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో కుల మతాలకు అతీతంగా ఫాతెహాలు ఇప్పించారు.ముఖ్యంగా తల్లి పీరు వారి ఘణమైన చరిత్రగా అక్కడి ముజావర్లు కొనియాడారు.ఇక్కడ భక్తులు ఎంతో మంది ప్రతి యేడాది ఇక్కడ తల్లి పీరు వద్దకు వచ్చి భక్తులు భక్తీ శ్రద్ధలతో తమ కోరికలను కోరుకుంటారని పిల్లలు లేని మహిళలకు ఇక్కడికి వచ్చి ప్రత్యేకంగా తమ సమస్యలు గురించి కోరుకుంటారని.తమ తమ కోరికలు తీరిన తరువాత వారు ఇక్కడి వచ్చి తమ మొక్కుబడులు చెల్లించుకుంటారని మత పెద్దలు తెలిపారు.

## సిగాచి పరిశ్రమలో ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన సిఐటియు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై06రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలోపాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగినటువంటి ప్రమాదంలో మరణించినటువంటి కుటుంబాలను పరామర్శించి ఇంకా డెడ్ బాడీ లు దొరక ఎదురు చూస్తున్న ఒక్కొక్క కుటుంబానికి సిఐటియు యూనియన్ల తరఫున ఆర్థిక సహాయం 5,000 రూపాయలు చొప్పున తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అందించారు. శాండ్విక్, తోషిబా, సిబిఎల్, కిర్బీ.. యూనియన్ నాయకులు, పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నం పరబ్రహ్మ స్వరూపం ఆహారాన్ని వృధా చేయవద్దు స్టిక్కర్ కార్యక్రమం





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 5 (రిపబ్లిక్ న్యూస్)**
అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో అన్నం పరబ్రహ్మ స్వరూపం ఆహారాన్ని వృధా చేయవద్దు అన్నపూర్ణ సేవా సమితి జగ్గయ్యపేట అనే స్టిక్కర్స్ ని బైకులపై అతికించే కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వారి సోదరులు శ్రీరాం ధనుంజయ (చినబాబు) జగ్గయ్యపేట పట్టణం బంగారు కొట్ల సెంటర్ బోర్డు హై స్కూల్ సెంటర్ నందు స్టిక్కర్లను బైకులపై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవాసమితి ప్రతినిధి మహంకాళి జయప్రకాష్ అన్నపూర్ణ సేవా సమితి మిత్రబృంద సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని.

## నందిగామ మున్సిపల్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిరసన




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 5 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మున్సిపల్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిరసన తెలియజేయడం జరిగింది.
సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులందరికీ జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలి. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి. ఇంజనీరింగ్ కార్మికులకు వయోపరిమితి 62 సంవత్సరాల పెంచాలి. ఇంజనీరింగ్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. ఇంజనీరింగ్ కార్మికులు ప్రమాదం జరిగితే ప్రమాద భీమా సౌకర్యం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 12వ తారీకు లోపు ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే 12వ తేదీ అర్ధరాత్రి నుండి సమ్మె బాట పట్టడం జరిగిందని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ నాయకులు పరిమి రవి అధ్యక్షులు, కార్యదర్శి శ్రావణ్ కుమార్, కోశాధికారి కండెల శీను, సహాయ కార్యదర్శి దారెల్లి అశోక్, దాసు, వంశీ, రవి, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంకర్ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 5 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన వంక రాములు ఇటీవల మరణించారు. ఈ రోజు ఆయన దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో మంచినీటి సౌకర్యాన్ని పెంచడానికి ఏర్పాటు చేసిన ట్యాంకర్‌ను ఈ రోజు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ ట్యాంకర్‌ను గ్రామానికి చెందిన వంక రాములు జ్ఞాపకార్థంగా, వారి కుమారుడు వంక ఏసుబాబు గ్రామ ప్రజల ఉపయోగార్థం బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమం కోసం ఇలాటి సేవా కార్యక్రమాలు అత్యంత ప్రశంసనీయమైనవి. ఇది గ్రామంలో మంచినీటి సమస్యను సత్వరమే పరిష్కరించడంలో ఉపయుక్తమవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమ పథకాల వల్ల

## ప్రజలందరూ ఆనందం తో ఉన్నారు.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 5 (రిపబ్లిక్ న్యూస్)** థాంక్యూ సీఎం, థాంక్యూ సీఎం, అని చెబుతున్న నందిగామ మండలం తక్కెళ్ళపాడు గ్రామప్రజలు. నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకివీరాస్వామిన్ హర్షం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం నందిగామ శాసనసభ్యులు గౌరవనీయులు తంగిరాల సౌమ్య సూచన మేరకు ఈరోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 4.వ రోజు,నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో ఇంటి, ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచిపెట్టి వారికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరకి వీరాస్వామిన్ ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఇంటికి వెళ్లి వారితో మమేకమై ముచ్చటిస్తూ గత సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టారని అవి ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకు ఈ సుపరిపాలల్లో తొలి అడుగు కార్యక్రమం అని అందుకునే డోర్ టు డోర్ తిరుగుతున్నామని, ఇంకా రాబోయే రోజుల్లో ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తారని ప్రజలకు వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సజ్జ అజయ్, యూనిట్ ఇంచార్జ్, తక్కలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమెడి సురేష్, మాజీ మండల ప్రాదేశకవర్గ సభ్యులు దోమలూ రి రామచంద్రరావు,మార్కపుడి అప్పారావు, మార్కపుడి ప్రభుదాస్, మార్కాపుడి వెంకటేశ్వర్లు బూత్ కన్వీనర్స్ మార్కపుడి సంగయ్య, వేల్పుల ప్రభాకర్, మార్కపుడి అప్పారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కింగ్స్ వాటర్ వాష్ ను ప్రారంభించిన సామినేని ఉదయభాను.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 5 (రిపబ్లిక్ న్యూస్)**
మైలవరం నియోజకవర్గం, రెడ్డిగూడెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు నూతనంగా ఏర్పాటు చేసిన కింగ్స్ వాటర్ వాష్ షాప్ ను ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ఈ కార్యక్రమం లో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాదరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై06రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండలం ఖానాపూర్ (%B%) గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగారం గారి మనుమరాలి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ,వారితోపాటు రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్లు దేవయ్య, ఈశ్వర్, సంగయ్య నాయకులు భాగయ్య, రాములు, విటల్ తదితరులు ఉన్నారు.

## మోహరం శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై06రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మున్సిపాలిటీ పట్టణంలోని నెహ్రూ నగర్ లో మోహరం సందర్భంగా మౌలాలి పీరును దర్శించుకుని ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి , వారితోపాటు రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి గారు,మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నర్సింలు, ఇస్మాయిల్, తదితరులు ఉన్నారు.

## మెప్మా ఆర్పి ల మూడేళ్ల కాల పరిమితి జీవ రద్దు.

### ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం భరోసా.

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలభిషేకం చేసి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి కృతజ్ఞతలు తెలిపి స్వీట్స్ పంచిన ఆర్పీలు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 5 (రిపబ్లిక్ న్యూస్)**పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ లకు సంబంధించి మూడేళ్ల కాల పరిమితి నిబంధన తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఆర్పీ లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటామని ప్రకటించారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని కలిసి హర్షం వ్యక్తం చేశారు. పొదుపు సంఘాల సభ్యులను సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్పీలు మూడేళ్ల వరకే పని చేయాలని గత ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీనిని ఎత్తివేయాలన్న విజ్ఞప్తిపై కూటమి ప్రభుత్వం అనుకూలం గా స్పందించి ఆ ఉత్తర్వులను రద్దు చేయడంతో ఆర్పీలు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని కలిసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీరాం చిన్నబాబు, మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్స్ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురం పంచాయతీ గ్రామసభ.



**కాకినాడ జిల్లా ప్రతినిధి జులై 5, (రిపబ్లిక్ న్యూస్)**
కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం. శ్రీరాంపురం గ్రామపంచాయతీ వద్ద పంచాయితీ కార్యదర్శి. సోమేశ్వర్యరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతూ. గ్రామం అభివృద్ధి కొరకు. ముమ్ముడి వారి పోడు నుండి శ్రీరాంపురం వరకు. రెండు లక్షల 99 వేల 90059 నిధులతో విద్యుత్ పోల్స్ అలాగే ముమ్ముడు వారి పోడులో రెండు లక్షల నిధులతో 150 మీటర్ల మట్టి రోడ్డును నియమించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఇంకా గ్రామంలో అభివృద్ధి కొరకు ఇంటి పని విధివిధానాల కోసం శానిటైజర్ నీటి కొరత విషయంలో తగిన జాగ్రత్తలు కొరకు బాధ్యత వహిస్తాను ఆయన అన్నారు. కార్యక్రమంలో,సచివాలయం ఉద్యోగస్తులు, అంగనవాడి వర్కర్స్,జాతీయ ఉపాధి హామీ, ఫీల్డ్ అసిస్టెంట్, చైతన్య కుమార్, పంచాయతీ స్లిప్పర్స్, గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జి జి హెచ్ డైరెక్టర్. రావు అక్షయ్ పెద్దవారిపట్ల గౌరవం



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూలై 5, (రిపబ్లిక్ న్యూస్)**
వాకతిప్ప కుతుకుడుమిల్లి గ్రామ సభలో ఆసక్తికర సమావేశం చోటు చేసుకుంది. జనసేన నాయకులు, కాకినాడ జిజిహెచ్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రావు అక్షయ్ గారు గ్రామ సభలో పాల్గొనటానికి వచ్చారు. అయితే అక్కడ ఉన్న సర్పంచ్, ఎంపిటీసీలు,అధికారులు లేచి వేదిక మీద కూర్చోమని ఆహ్వానించారు. దానికి అక్షయ్ గారు ప్రోటోకాల్ ప్రకారం ప్రజల నుండి ఎన్నికైనవారు వేదిక మీద కూర్చోవాలి కాబట్టి నేను కిందనే కూర్చుంటాను అని చెప్పారు. వెంటనే అక్కడ నసుంచి మైక్ తీసుకొని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆయన అనుచరులు మొదటి గ్రామ సభ నుండి ఎప్పుడూ అక్షయ్ గారు వేదిక మీద కూర్చోలేదు అని ఆసక్తిగా తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్విమ్మర్ తులసీ చైతన్య బృందానికి దేవినేని ఉమా శుభాకాంక్షలు




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ (గొల్లపూడి) - 05 జులై (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ పోలీస్ విభాగానికి చెందిన ప్రముఖ స్విమ్మర్ ఎం. తులసీ చైతన్య, తన శిష్యులతో కలిసి టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ను గొల్లపూడిలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా తులసీ చైతన్య శిక్షణలోని యువ స్విమ్మర్లు నర్సరీ విభాగం నుండి ఆర్య నిఖీ, ఫస్ట్ క్లాస్ నుండి నాగసాయి ఆశ్రిత్, 6వ తరగతి నుండి రాజీవ్‌లు జులై మూడో వారంలో ఆస్ట్రియా నుండి జర్మనీ వరకు 5 కిలోమీటర్ల దూరం ఈత సవాలును స్వీకరించనున్నారు. ఈ అసాధారణ సాహసం కోసం వారికి దేవినేని ఉమామహేశ్వర రావు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తులసీ చైతన్య గతంలో 2022 లో రాష్ట్రపతి చేతులమీదుగా ప్రతిష్ఠాత్మక టెంజింగ్ నార్గే నేషనల్ అడ్వేంచర్ అవార్డును అందుకున్న విషయం గమనార్హం. తులసీ చైతన్య శిక్షణలోని ఈ యువ స్విమ్మర్లు తమ ప్రతిభ, సాహసంతో రాష్ట్రానికి, దేశానికి గర్వకార ణంగా నిలుస్తున్నారు. వారి ఈ అంతర్జాతీయ సవాలు విజయ వంతం కావాలని, వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షిద్దామన్నారు. తులసీ చైతన్య బృందానికి ప్రత్యేకంగా దేవినేని ఉమా అభినందనలు తెలిపారు.

# డ్రైనేజీ వ్యవస్థలో గేమ్ చేంజర్‌గా మారునున్న మ్యాజిక్ డ్రైయిన్

### -భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా మ్యాజిక్ డ్రైయిన్స్ ఏర్పాటు -'మ్యాజిక్ డ్రైయిన్'తో మురుగునీటికి చెక్

### -విన్నూత విధానంతో డ్రేనేజీ వ్యవస్థ అభివృద్ధి- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 5 (రిపబ్లిక్ న్యూస్)**
భూగర్భ జలాల పెంపు మురుగు నీటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన "మ్యాజిక్ డ్రెయిన్" డ్రైనేజీ వ్యవస్థలో గేమ్ చేంజర్‌గా మారనున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. భూగర్భ జలాల పెంపు మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద వినూత్నం గా ప్రవేశ పెడుతున్న మ్యాజిక్ డ్రెయిన్ విధానాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నందిగామ మండలం సోమవరం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాల ను పెంచాలన్న లక్ష్యంతో పాటు మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు మ్యాజిక్ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పారిశుధ్యం, భూగర్భ జలాల పునరుద్ధరణ మెరుగుపరుస్తూ మురుగునీటి దుర్వాసన, దోమల వ్యాప్తిని అరికట్టడం మ్యాజిక్ డ్రెయిన్ ప్రాజెక్ట్ లక్ష్యమన్నారు. సాంప్రదా య కాంక్రీట్ ఛానల్ (సిసి) డ్రైనే జీ వ్యవస్థల మాదిరిగా కాకుండా నూతన పద్ధతయిన మ్యాజిక్ డ్రెయిన్ ద్వారా గృహాల నుండి విడుదలయ్యే మురుగునీరు ప్రత్యేకంగా రూపొందించిన కందకం ద్వారా నేరుగా భూమిలోకి



చొచ్చుకుపోయే అవకాశం ఉంటుంన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సరైన డ్రైనేజీ సదుపాయాలు లేక ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఈ వ్యవస్థ దోహదపడుతుందని తద్వారా ప్రజారోగ్య సమస్యల కు పరిష్కారం లభిస్తుందన్నారు. ఖర్చుతో కూడుకున్న కాంక్రీట్ డ్రెయిన్‌ల నిర్మాణానికి ప్రత్యా మ్నాయంగా మ్యాజిక్ డ్రెయిన్ లు ఏర్పాటు చేస్తున్నట్లుఆయన తెలిపారు. గృహల నుండి వినియోగించిన వ్యర్థాలు ఔట్‌లెట్‌ల నుండి వచ్చే మురుగునీరు బహిరంగంగా ప్రదేశాలలో ప్రవహించకుండా మ్యాజిక్ డ్రెయిన్ పొరల కందకంలోకి చొచ్చుకుపోయి భూగర్భంలోకి కలిసి సహజంగా వడపోత ద్వారా భూగర్భ జలా లను పెంరిగేందుకు దోహదపడు తుందన్నారు. 100 మీటర్ల సిసి డ్రెయిన్ నిర్మాణానికి దాదాపు 4,000 వేల రూపాయలు ఖర్చు అవుతుందని అదే 100 మీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణానికి 1000 రూపాయల ఖర్చుతో పూర్తి చేయవచ్చునన్నారు. పైలెట్ ప్రాజక్టుగా చేపట్టిన నమూనా విజయవంతమైతే జిల్లాలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని "గ్రామీణ మురుగునీటి నిర్వహణలో గేమ్ ఛేంజర్‌గా మ్యాజిక్ డ్రెయిన్ మారబోతుందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పిడి ఎ. రాము, ఏపీడి కె.శ్రీనివాసరావు, ఏపివో ఎ. శరత్‌బాబు, ఎంపిడివో కె. శ్రీనివాసరావు, తహశీల్దార్ సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో "ఉచిత అంబులెన్స్ సర్వీసు ప్రారంభం"

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 5 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణ పరిధిలో గల ఆర్యవైశ్య కుటుంబాల్లో ఉన్న వారికి, ఆరోగ్యరీత్యా అత్య వసర ప్రాణాపాయ పరిస్థితి కలిగినప్పుడు సుదూర ప్రాంతాలకు రవాణా కొరకై "ఉచిత అంబులెన్స్ సర్వీసు" ఏర్పాటు చేయటం సంతోష దాయకం అని నందిగామ సర్కిల్ ఇన్ స్పెక్టర్ వై.వి.యల్. నాయుడు అన్నారు. నందిగామ రైతుపేట వాస్తవ్యులు కపిలవాయి మల్లికార్జునరావు ధనలక్ష్మీ ల కుమారుడు (ఎన్ ఆర్ ఐ) యూకే లో ఉంటున్న కపిలవాయి గంగాధర్ (గంగ) మాతృభూమి మీద ఉన్న మమకారంతో,తన సొంత నిధుల నుంచి 4 లక్షల రూపాయలు వెచ్చించి, గంగాధర్ స్నేహితులు మాధవ్ కుమార్ బోయపాటి లత వారి వివాహ వార్షికోత్సవ సందర్భం గా దంపతులను అభినందిస్తూ ఈరోజు నందిగామ ఆర్యవైశ్య సంఘానికి సంఘ ప్రముఖుడు పారేపల్లి సాయిబాబుకు ఉచితంగా అంబులెన్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ ప్రధాన ఆర్గనైజర్ పారేపల్లి సాయిబాబు మాట్లాడు తూ నందిగామ పట్టణ పరిధిలో కల ఆర్యవైశ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నామమాత్రపు రుసుముతో ఆక్సిజన్ సిలిండర్ తో కూడిన ఈ అంబులెన్స్ (%రాజ%) సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని అయితే కావలసినవారు 98 490 48 238




నెంబర్ కు కాల్ చేయాలని అన్నారు. గాంధీ సెంటర్లో ఈరోజు జరిగిన ఆవిష్కరణ కార్యక్రమానికి అనేకమంది ఆర్యవైశ్య, వైశ్యతర ప్రముఖులు హాజరై కార్యక్రమం లో పాలుపంచుకున్నారు అంబులెన్స్ ను ఉచితంగా వితరణ చేసిన డోనర్స్ ను సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ వై.వి.యల్ నాయుడు ఇతర ప్రముఖులు అభినందించి శాలువాతో సత్కరించారు. తదుపరి ఆర్యవైశ్య సంఘం తరపున సి.ఐని శాలువాతో సత్కరించా రు. గాంధీ సెంటర్లో అట్టహాసంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ సందర్భంగా బాణాసంచా కాల్చి, విచ్చేసిన వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంబులెన్స్ ప్రధాన ఆర్గనైజర్: పారేపల్లి సాయిబాబు ప్రభుత్వ హస్పటల్ కమిటీ చైర్మన్: ఏపూరి నాగేశ్వరరావు మూడవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్: షేక్ ఖాలిక్ నాలుగో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్:



మారం అమరయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్-తెలుగుదేశం పార్టీ నాయకుడు: మహంకాళి కోటేశ్వరరావు(కోటి)అంబులెన్స్ కో - కన్వీనర్:కందుకూరి మహేష్ కుమార్ అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు: పరిశె మల్లికార్జున రావు పారా పూర్ణ వాసవి క్లబ్ సిల్వర్ లి కెసిజిఎఫ్ అధ్యక్షుడు: పులిపాటి వెంకటేశ్వరరావు వాసవి క్లబ్ అధ్యక్షుడు: కొప్పు మురళీకృష్ణ యన్.టి.ఆర్.జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షుడు: మోరిశెట్టి కృష్ణ చైతన్య దేవత వెంకటేశ్వరరావు (టైపు)యరగొర్ల రామారావు బలుసుపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పక్క పొలం వారి కుటుంబం నుండి నాకు ప్రాణాని ఉంది

## బాధితుడు ,నారాయణప్ప





**శాంతి పురం( రిపబ్లిక్ న్యూస్) జూలై 5**
శాంతీపురం మండలం, కడపల్లి గ్రామ పంచాయతీ, కదిరివోబనపల్లి మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి స్వగృహం ముందర ఉన్న నా పొలం లో ఈ రోజు ఉదయం 8.30గం.లకు పని చేస్తుంటే సుందరప్ప , అతని భార్య నారాయణమ్మ, కొడుకు సత్య కుమార్, మనమడు సుదర్శన్ మరియు కోడలు వచ్చి నానారకాల దుబ్బాషలతో మాట్లాడినారు. సుందరప్ప నా కుడి చేయి పట్టుకుంటే, అతని భార్య నారాయణమ్మ చేతిపిడికి తో నా రొమ్ము పై గుద్దినారు. వెంటనే నేను వారి వద్దనుండి తప్పించుకొలోగా సుందరప్ప మనమడు బండరాయి తీసుకుని నాపై వేయగా భయంతో నేను నా పొలం లో కి పరుగెత్తెనాను వారి నుండి నా ప్రాణ రక్షణ కోసం నేను గాయాలతో వెళ్లి



కుప్పం. ప్రభుత్వ హాస్పిటల్ చికిత్స తీసుకుంటున్నాను 1నిమిషం లో నా ప్రాణం గాలిలో కలచి పోయిందేది. 3సం.లకు ముందు నా పొలం కబ్జా చేసిననారు సుందరప్ప. రెవెన్యూ పోలీస్ సహాయం తో సర్వే నిర్వహించిన హద్దు ప్రకారం నా పొలం లో నేను ఉంటే , సుందరప్ప కుటుంబీలు కావాలని సరిహద్దులలో ఉన్న రాళ్ళు తొలగించి, నా పై హత్య ప్రయత్నం చేయుచున్నారు. స్వాధీనం నన్ను భయభ్రాంతుగురిచేస్తున్నారు. ఇప్పటికీ చాలా సార్లు పోలీస్ కంప్లైంట్ ఇచ్చిన ఏమాత్రం మార్పు లేదు సుందరప్పకు. నా కుమారుడు



ఇండియన్ ఆర్మీ దేశ రక్ష కోసం యరియానా లో ఉన్నాడు. దయచేసి ఉన్నతాధికారులు నాకుటుంబాని ప్రాణం రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

# పేదరిక నిర్ములనలో రెడ్ క్రాస్ భాగం కావాలి

## కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచన

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 5 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 విధానాన్ని అమలుచేసే విషయంలో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ పూర్తి స్థాయిలో కార్యాచరణతో చేయి అందించాలని రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ అధ్యక్షు లు, జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీతో జిల్లా కలెక్టర్ శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని ఆయన చాంబర్లో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఇప్పటివరకు చేస్తున్న సేవలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సమరం, వైస్ చైర్మన్ డా. వెలగా జోషి హాజరైన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో పీ4 విధానాన్ని అమలు చేస్తుందని, దీనిలో రెడ్



క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో భాగస్వా మ్యం అవ్వాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 65 వేల కుటుంబాలు పేదరికంలో ఉన్నట్లు గుర్తించామని, వారందరినీ ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ పేదరిక నిర్మూలనలో పూర్తిగా భాగస్వామ్యం అయ్యి, పేదరికం లో ఉన్న పేదలను కొంతమందిని దత్తత తీసుకోవడం, వారికి కావలిసిన మౌలిక సదుపాయా లు కల్పించడం, వారిని స్వయం పోషకులుగా తీర్చిదిద్దటానికి కావలసిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడం చేయాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని చాలామంది దాతలు ముందుకు వస్తున్నారని, పేదరిక నిర్మూలనలో సహాయ సహకారాలు అందిస్తున్నారని కలెక్టర్ వివరించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సమరం మాట్లాడుతూ పేదరిక నిర్మూలనలో పూర్తిస్థాయిలో తాము భాగస్వామ్యం అవుతామని, తమకు కొన్ని కుటుంబాలను కేటాయిస్తే వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి కావలసిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో గుర్తించిన పేదరికంలో ఉన్న వారి జాబితాలు తమకు అందజేస్తే,వారిలో కొంతమంది బాధ్యతను తాము స్వీకరించి వారిని పేదరికం నుంచి విముక్తి కలిగే దిశగా కార్యచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ సెక్రటరీ చిట్టిబాబు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ ,హంగీర్గ రోడ్డు కోసం తండావాసుల ధర్నా



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై06రిపబ్లిక్ న్యూస్:**
తాండవాసులునారాయణఖేడ్ మండలం హంగీర్గ గ్రామం వద్దగల శ్యామా తండావాసులు శనివారం ధర్నా నిర్వహించారు.తమ తండాకు వెళ్లే రహదారిని కొందరు జేసీబీతో తవ్వేయడంతో తాండవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శ్యామా తండాకు ఉన్న రహదారిని యథాతథంగా ఉంచాలని డిమాండ్ చేస్తూ.. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. ఈ కార్యక్రమంలో తండావాసులు, తదితరులు పాల్గొన్నారు

# సిగాచి పరిశ్రమ ప్రమాదంపై జడ్జితో న్యాయ విచారణ జరపాలి

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై06రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో సుక్కరామయ్య మాట్లాడుతూసిగాచి పరిశ్రమ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. సిగాచి ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, తక్షణం మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టరేట్ వద్ద సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందజేశారు.




# మొహరం పండుగ ను ప్రశాంతంగా జరుపుకోండి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.**
**అందరూ సోదరభావంతో మెలగాలి - ఎస్సై రమేష్ బాబు**



**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) 05**
రామసముద్రం మండల చుట్టుపక్కల ప్రాంతాల హిందూ ముస్లిం సోదరులు మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు మండల ఎస్సై రమేష్ బాబు తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్లో మత పెద్దలతో నిర్వహణతో మాట్లాడి,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు.గ్రామ పెద్దలు,చిన్న,పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పు అన్నారు. అందరూ సోదర భావంతో మెలగాలని సూచించారు. మొహరం పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి చోట రాజకీయ కక్షలుతో కూడిన గొడవలు సృష్టించే వారిపై కేసు నమోదు చేస్తారని తెలిపారు.

## తొమ్మిదవ రోజు(సరిగీసు) వైభవంగా మొహరం వేడుకలు




**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్)జులై 05**
మండలం లో తొమ్మిదవ రోజు శనివారం మొహరం వేడుకలు వైభవంగా నిర్వహించారు. హస్సేన్,హుస్సేన్ బాబాయ్యలను చక్కగా అలంకరణ చేసి గంధపు పీర్ల కు ప్రత్యేక సదివింపులు చేసి హిందూ ముస్లిం సోదరులు అగ్ని గుండంకు ప్రత్యేక సదివింపులు చేసి అగ్నిగుండంను వెలిగించిన మతగురువు. ఆయన మాట్లాడుతూ మాబూసాబ్ ఉదయం 3.00-4:30గంటల మధ్య లో అగ్ని గుండ ప్రవేశం ఉంటుందని తెలిపారు. మొహరం వేడుకలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. మొహరం వేడుకలు అంగరంగ వైభవంగా మత సామారస్యంగా కుల మతాల అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. హిందూ,ముస్లిం సోదరీ సోదరలు వాయిధ్యాలు నడుము పానకం కుండలు మోసి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామంలో ఉన్న పెద్దలు యువకులు ఆటల పాటలతో హోరెత్తించారు.విచిత్ర వేశాదారణలతో పీర్ల చావిడి దగ్గర ఆడారు.ఈ వేడుకలు తిలకించడానికి మండలంలోని భక్తులు,ఇతర జిల్లాల నుండి కాక ఇతర రాష్ట్రల నుండి వచ్చి భక్తులు పీర్లకు బాబాయ్యలకు చెక్కెర,బెల్లం,బొరుగులు సదివింపులు చేసి మొక్కులు చెల్లించుకుని వేడుకలు తిలకించారు. మొహరం తిలకించడానికి వచ్చిన భక్తులకు గ్రామ పెద్దలు గ్రామస్తులు చే అన్నదానం నిర్వహించారు.

## ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**మదనపల్లి రూరల్ (రిపబ్లిక్ న్యూస్) 05** మదనపల్లి మండలం సిటిఎం పంచాయతీ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ గత సంవత్సరం నుండి ఇచ్చిన పథకాల కరపత్రాన్ని ఇంట్లోని ప్రజలకు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అందజేశారు. వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు పింఛన్, చదువుకునే పిల్లలకు 13000 రూపాయలు తల్లికి వందనం,మూడు గ్యాస్ సిలిండర్లు, నాణ్యమైన రేషన్ బియ్యం ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే గారు తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు గురుమూర్తి గౌడ్ గారు సురేష్ గారు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు....

## అవుకు లో మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.**
**అందరూ సోదరభావంతో మెలగాలి**



**అవుకు జులై 05 (రిపబ్లిక్ న్యూస్)**
అవుకు లో గ్రామంలో హిందూ ముస్లిం సోదరులు మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు మండల ఎస్సై రాజారెడ్డి తెలిపారు. శనివారం పీర్ల చావిడిల పెద్దలతో మాట్లాడి,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు.గ్రామ పెద్దలు,చిన్న,పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు. అందరూ సోదర భావంతో మెలగాలని సూచించారు. మొహరం పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి చోట రాజకీయ కక్షలుతో కూడిన గొడవలు సృష్టించే వారిపై కేసు నమోదు చేస్తారని ఎస్సై రాజారెడ్డి తెలిపారు ,

## రాయికోడ్ మండలం నుంచి ముగ్గురు విద్యార్థులు బాసర ఐఐఐటీకి ఎంపిక -విద్యాధికారి మాణయ్య





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**జులై05రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగీతం నుంచి ఎల్గోయి సమీనా, మోడల్ స్కూల్ నుండి నిజాముద్దీన్, షెరి అహ్మద్, స్పందన బాసర ట్రిపుల్ ఐటికి ఎంపిక కావడం జరిగిందని మండల విద్యాధికారి మాణయ్య తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఆయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలపడం జరిగింది. భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని వారు కోరారు.

# చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది

## చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే:- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జులై 05 (రిపబ్లిక్ న్యూస్)**
సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రతిరోజు వ్యాయామం నిర్వహిస్తూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన పరేడ్ నందు జిల్లా ఎస్పీ ఐపీఎస్ పాల్గొని సిబ్బంది సూచనలు చేశారు. ముఖ్యంగా సిబ్బంది ప్రతిరోజు వ్యాయామం చేయాలని ప్రతి వరం శనివారం నిర్వహించే పరేడ్ నందు పాల్గొని పోలీసు నిర్వహించే కవాతునందు పరిపూర్ణత చెందాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని విధుల నందు ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించవద్దని సూచించారు. ముఖ్యంగా సిబ్బంది ఇతరులకు షూరిటీ (లోన్ నందు హామీ) ఇచ్చే సమయంలో సరైన వారికి ఇవ్వాలని లేని పక్షంలో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. చట్టం ప్రతి ఒక్కరికి సమానమని అందరికీ ఒకేలా వ్యవహరిస్తుందని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కానీ పాల్గొన్నట్లయితే వారికి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. విధులను నిర్వర్తిస్తున్న క్రమంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. శనివారం పరేడ్ నందు జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలలో మరియు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు పరేడ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పరేడ్ నందు పోలీసులకు సంబంధించినటువంటి లాఠీ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లాంటివి సిబ్బందికి శిక్షణను అందజేస్తారు. 50 సంవత్సరముల పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా యోగ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేకుండా పోయింది

**మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్**
**ర్యాకల్ పెట్రోల్ పంపు వద్ద కారు బోల్తా ఇద్దరికీ గాయాలు**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై06రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండల కేంద్రంలోలినారాయణఖేడ్ వయా ర్యాకల్ సీర్గాపూర్ మాసాన్ పల్లి రోడ్డు సింగిల్ రోడ్డును గత ప్రభుత్వం డబల్ రోడ్డు గా మార్చడం కోసం 16 కొట్లు నిధుల కేటాయింపు జరిగింది రోడ్డు కాంట్రాక్టర్ దానిని నత్త నడకగా పనులు కొనసాగిస్తుండడం వల్ల ఈ మార్గంలో అనేకసార్లు యాక్సిడెంట్లు కావడం ప్రజలు విపరీతమైన ఇబ్బందులు పడడం ప్రాణాలు పోవడం కూడా జరిగింది మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ గారు గతంలో ఆర్డీవో మరియు కలెక్టర్ గారికి కూడా వినతిపత్రం అందజేశారు అయినా అధికారులు ఎలాంటి చలనం లేదు ఇప్పటికైనా రోడ్డు కాంట్రాక్టర్ స్పందించి వెంటనే పనులు చేపట్టి త్వరగా ఈ రోడ్డును పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు ర్యాకల్ సమీపంలో రోడ్డు కంకర తేలి గుంతలు పడిన కారణంగా కారు అదుపుతప్పి పలువురికి గాయాలయ్యాయి ర్యాకల్ గ్రామస్తులు రాస్తారోకో కూడా చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యా కమిటీ చైర్మన్ తిమ్మాపురం,జ్ఞానేశ్వర్,పండరి,నెహ్రూ కాంట్రాక్టర్ ఈ రోడ్డును తొందరగా పూర్తి చేయాలని పరిసర గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

## కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**యాలాల.జూలై 5 జూలై (రిపబ్లిక్ న్యూస్)**
జూలై 10,11 తేదీల్లో వికారాబాద్ లో జరిగే కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలనికెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పిలుపు నిచ్చారు.శనివారం యాలాల మండల కేంద్రం లో నిర్వహించిన సమావేశం లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వికారాబాద్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు జూలై 10,11,తేదీలలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయం లొ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో శిక్షణా తరగుతులు జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నికలలో ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం పథకం ఉన్నట్టా లేనట్టా అని ప్రశ్నించాడు.రాజీవ్ యువ వికాసం వలన దళితులకు ఒరుగేది ఏమీ లేదని .సంక్షేమ పథకాల జాడే లేదన్నారు.ఎన్నో ఆశలతో ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం దళిత యువకులు ఎదురు చూస్తున్నారని, ఏ ఒక్క స్కీమ్ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ పేరుతో ప్రస్తుతం ఉన్న గురుకులాలను ఎత్తివేయడం మానుకోవాలని అన్నారు. నాణ్యమైన విద్య,వైద్యం అందరికి ఉచితంగా అందించాలని కోరారు. జూలై 10,11తేదీల్లో వికారాబాద్ జిల్లా కేంద్రం లో జరిగే శిక్షణా తరగుతలకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు,ఈ తరగతులకు ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబుతో పాటు రాష్ట్ర, నాయకులు హాజరావుతున్నారని అన్నాడు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు బస్వరాజ్,కృష్ణ,మల్లేశం, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం. మేల్కొనాల్సిన సమయం..



**ఆదిలాబాద్ జిల్లా జూలై 05 (రిపబ్లిక్ న్యూస్)**
భారతదేశం 3,287,263 చ.కి.మీ. వైశాల్యంతో ప్రపంచంలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ 143 కోట్ల జనాభాతో మొదటి స్థానంలో ఉన్నది. ఇక్కడ జనసాంద్రత (485/చ.కి.మీ.) కూడా ఎక్కువే. అయితే ఉత్తర, భారత దేశాల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను కఠినంగా పాటించగా, ఇప్పుడు ఇక్కడ సమస్యలు ఎదురవుతున్నాయి. అయితే ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారత దేశంలో యువ జనాభా 65% (35 ఏళ్లలోపు) ఉంది. సరైన అర్బన్ ప్లానింగ్ పాలసీ, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక వినియోగం వంటి వాటిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. విద్య, ఆరోగ్యం, సాంకేతికతను ఉపయోగించి జనాభాను ఒక శక్తిగా మార్చాలి. ఎక్స్ పోర్ట్-ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. సాంకేతికతను ఉపయోగించి, గ్రామీణ-నగర అసమానతలు పూర్తి వివరాలు త్వరలో..

# జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఐడి కార్డు అందజేత



**తాండూరు జూలై 5 (రిపబ్లిక్ న్యూస్)**తన జన్మదిన సందర్భంగా యువకుడు ప్రభుత్వ పాఠశాల చదివి విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ఐడి కార్డుల ను తయారుచేసి ఉచితంగా అందజేశారు. తాండూర్ పట్టణానికి చెందిన స్నేహ బుక్ సెంటర్ నిర్వాహకులు కిరణ్ తన పుట్టినరోజు శనివారం ఉండటంతో గతంలో పుట్టినరోజు సందర్భంగా ఏదో ఒకటి చేయాలని చేయాలని కిరణ్ నిర్ణయించుకోవడంతో తాండూర్ పట్టణంలో స్థానికంగా ఉండే గణిత ఉపాధ్యాయుడు కె రవీందర్ గౌడ్ తమ ప్రభుత్వ పాఠశాల దుద్యాలలో పేద విద్యార్థులు చదువుకుంటారని వారి అవసర నిమిత్తం పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఐడి కార్డులను అందించాలని అభ్యర్థించగా వెంటనే కిరణ్ ఒప్పుకొని శనివారం ఆ ఐడి కార్డులను స్థానిక ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక కోశాధికారి గోపాల్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఇలాంటి సహకారం అందించడం సంతోషం గా ఉందని అన్నారు. పుట్టినరోజు వేడుకకు ఆడంబరాలకు పోకుండా యువకుడు ఈ సహాయాన్ని అందజేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో హరివిల్లు ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ మురారి , ఐడి కార్డు దాత కిరణ్ తదితరులు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు



**ఆదిలాబాద్ 05 జులై( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మాజీ ఎంపీ సోయం బాపూరావు మంత్రి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం బోథ్ నియోజవర్గానికి అదనంగా 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చెయ్యాలని మంత్రి కి మాజీ ఎంపీ సోయం బాపూరావు గారు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. దింతో మంత్రి పొంగులేటి గారికి రాష్ట్ర ప్రభుత్వానికి బోథ్ నియోజవర్గ ప్రజల తరపున మాజీ ఎంపీ సోయం బాపూరావు గారు కృతజ్ఞతలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎంపీ సోయం బాపూరావు కుమారుడు సోయం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# శాస్త్ర సాంకేతిక వ్యవసాయ విజ్ఞానాన్ని ప్రతి రైతుకు అందించేందుకు కృషి

## :బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్



**బోథ్ 05 జులై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ) :** బోథ్ నియోజకవర్గంలోని రైతులందరికీ వ్యవసాయం, ఉద్యానవన పంటల, మత్స్య, పట్టుపురుగుల, సూక్ష్మ నీటి పారుదల, భూసార పరీక్షలు, యంత్రా లక్ష్మి లాంటి ప్రభుత్వ కార్యక్రమాలను చిట్ట చివరి రైతు వరకు తీసుకెళ్తామని శాస్త్ర సాంకేతిక రంగాలతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ బోథ్ బ్లాక్ ఫార్మర్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ అన్నారు

ఈ కమిటీలో బోథ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి 1) బండారి సుశీల/అశోక్-పిప్పల్ధరి 2) సుద్దుల లక్ష్మి/స్వామి-కుచులాపూర్ 3) కొట్టాల సంగీత/గంగారెడ్డి- పోచ్చేర 4) గడ్డల నారాయణ-కన్గుట్ట 5) కస్తూరి శ్రీకాంత్-భోథ్ 6) మడావి గంగారం-రేండ్లపల్లి 7) షేక్ అబూద్-(డేరా-దేమ్మి) 8) మహమ్మద్ రహీముద్దీన్-భోథ్సోనాల, బజార్హత్నూర్, నేరడిగొండ మండలాల నుంచి మొత్తం 25 మందితో కూడిన కమిటీ.రెండు సంవత్సరాల కాలపరిమితితో వీరందరూ పనిచేస్తారని , నూతన ఆత్మ కమిటీ నియామకానికి కృషిచేసిన బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు , జిల్లా ఇన్చార్జి మినిస్టర్ జూపల్లి కృష్ణారావు, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి ,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# వివిధ కుటుంబ సభ్యులను పరామర్శించి డీసీసీ ప్రధాన చంద్రశేఖర్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై06రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్ద మండలం గంగారం తండాకు చెందిన చౌహాన్ మారుతి మరియు పతూ తండాకు చెందిన రాథోడ్ మారుతి , ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన లిడీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, వారితోపాటు మండల పార్టీ నాయకులు గుండెరావ్ పాటిల్ మాజీ సర్పంచ్. అంజిరెడ్డి %జూఖఎం% వైస్ చేర్మెన్,నారాయణ్ జాదవ్,గాడ్డే అ%శీ%భరేష్,సునీల్ పాటిల్,రఘువాలు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన హైమక్స్ లైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై06రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల పరిధిలోని గ్రామ అభివృద్ధిలో భాగంగా విధి చౌరస్తా దగ్గర ఐమాక్స్ లైట్లను ప్రారంభించి మరియు గ్రామంలో దర్గా దగ్గర పీర్లను దర్శించుకుని గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్. లింగారెడ్డి. మన్నె కృష్ణ తాజా మాజీ ఎంపిటిసి లు. రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్ ,రవి పి ఎస్ ఎస్ వైస్ చైర్మన్,రాధా కిషన్,జాల శంకర్, కిష్టన్న,శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి,చరణ్ ,గ్రామ నేతలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ లోని పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై05రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్ల పరిశుభ్రత, ఆహార నాణ్యత, బోధన విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలు స్వయంగా తెలుసుకున్నారు. మీ భవిష్యత్తు బాగుండాలంటే బాగా చదవాలని ఆమె సూచించారు.

## జహీరాబాద్ లో ఆన్లైన్ ఓటర్ నమోదుపై బీఎల్ వోలకు శిక్షణ కార్యక్రమం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై06రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం,మొగుడంపల్లిలో మండలంలో తప్పుల్లేని ఓటరు జాబితా సిద్ధం చేయడమే లక్ష్యంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ వోలు) కృషి చేయాలని నాయబ్ తహసిల్దార్ జుబేర్ హైమద్ తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎలో వోలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్లైన్ విధానంలో ఓటర్ల నమోదు ప్రక్రియపై స్పష్టతనిచ్చే విధంగా మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు.

# ప్రారంభమైన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు.



**నంద్యాల జూలై 5 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల,నంది పైప్స్ బాడ్మింటన్ అకాడమీ నందు ఈరోజు శనివారం ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను ముఖ్య అతిథి నంది గ్రూపు సంస్థల అధినేత్రి సుజల ప్రారంబించారు .సుజల మాట్లాడుతూ ఈ పోటీలు ఇక్కడ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు గెలుపు,ఓటమి సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని క్రీడల వలన జీవితం ఏంతో ఉల్లాసంగా చురుకుగా ఉంటుందని ప్రతీ రోజు క్రీడలు దినచర్యలో భాగంగా ఉండాలని తెలిపారు. జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వంశీధర్ మాట్లాడుతూ.ఈ రోజు మరియు రేపు అండర్ 11,13 15 ,17,19 వయసు బాల బాలికల మరియు పురుషుల ,మహిళల విభాగంలో సింగిల్స్ మరియు డబుల్స్ పోటీలు నిర్వహిచబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషిరెడ్డి, సంజీవరెడ్డి, కోచ్, నాగార్జున పాల్గొన్నారు.

# బొగద టన్నెల్ వద్ద వ్యక్తి మృతి



**మహానంది, జూలై 5,( రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల-గిద్దలూరు నల్లమలలోని రైలు మార్గంలో గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. నంద్యాల రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్ వివరాల మేరకు నంద్యాల నుంచి నరసరావుపేటకు టికెట్ తీసుకున్న ఓ వ్యక్తి బొగద టన్నెల్ వద్ద మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాలకు తరలించారు. మృతుడి వయసు సుమారు 60 ఏళ్ల వరకు ఉంటుంది అన్నారు. మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# త్యాగానికి ప్రతీక మొహరం పండుగ

## -సయ్యద్ హుస్సేన్ భాష ఖాద్రి



**పాణ్యం ,ప్రతినిధి జుల్తై,05, ( ప్రజా రిపబ్లిక్ న్యూస్),** అమరవీరుల త్యాగానికి ప్రతీకగా ప్రజలందరూ మొహరం పండుగను జరుపుకుంటారని అల్వార్ స్వామి చావిడి నిర్వాకులు సయ్యద్ హుస్సేన్ భాషా ఖాద్రీ,సయ్యద్ సమీర్ భాష ఖాద్రి అన్నారు.మండల కేంద్రం మెయిన్ బజార్లో గల అల్వార్ స్వామి చావిడి వద్ద మొహరం పండుగ పెద్ద సరిగెత్తు సందర్భంగా చావిడి నిర్వాహకులు సయ్యద్ హుస్సేన్ భాషా ఖాద్రి,సయ్యద్ సమీర్ భాష ఖాద్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పెద్ద సరిగెత్తు వేడుకలు నిర్వహిస్తున్నారు.కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ అల్వార్ స్వామికి పతేహాలు నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.వచ్చిన భక్తాదులకు నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు.కావున ప్రజలందరూ ఐక్యమత్యంగా శాంతియుతంగా పెద్ద సరిగెత్తు వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో బాల వీరయ్య,భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# జిసి పాలెంలో సుపరిపాలన తొలి అడుగు



**బండి ఆత్మకూరు, జులై 5, (రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని జిసి పాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని గ్రామ టిడిపి నాయకులు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక టిడిపి నాయకులు కంచర్ల చిన్న లింగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామంలోని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం వాట్సప్ ఈ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో సంక్షేమం, అభివృద్ధి యజ్ఞముల సాగుతుందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పరితపిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బూతు కన్వీనర్ మోహన్ రావు ,నాయకులు నాగిరెడ్డి, ప్రసాద్, గోపాల్ , హుస్సేన్, రమణ, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 104 మంది వ్యక్తులు

**నంద్యాల ట్రాఫిక్ పోలీస్ వారు 60 కేసులు నమోదు**

**ఒక్కొక్కరికి 1,000/- రూపాయల చొప్పున 1,04,000/- ల జరిమాన విధించిన న్యాయస్థానం**

**రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించిన పోలీస్ అధికారులు**



**నంద్యాల క్రైం జూలై 5, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నంద్యాల సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో శనివారం స్కూలు, కాలేజీలు, ముఖ్యమైన కూడళ్లలో లారీ, ఆటో అసోసియేషన్ వారికి వివిధ రకాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 104 మందిని గుర్తించి వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా ఇందులో ట్రాఫిక్ పోలీస్ వారు 60 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. కేసు నమోదు అనంతరం వారిని కోర్ట్ నందు హాజరు పరచగా కోర్టు వారు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 1,04,000/- రూపాయలు జరిమాన విధించడం జరిగింది. నంద్యాల సబ్ డివిజన్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

### జన సేనా పార్టీ కార్యాలయంలోజనసేనా పార్టీ నాయకులు రాచమడుగు చందు ఆధ్వర్యంలో

# నంద్యాల ఎంపీ డా.శబరి వీరాభిమాని యువ నాయకుడు మనోజ్ జన్మదిన వేడుకలు..





**నంద్యాల.. జులై..05 (రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జనసేనా పార్టీ కార్యాలయంలో జనసేనా నాయకులు రాచమడుగు చందు ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి వీరాభిమాని మనోజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వారి ఆత్మీయతను పంచుకొని సంతోషాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేనా పార్టీ నాయకులు చందు తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు మనోజ్ మాట్లాడుతూ ప్రస్తుతం కూటమీ ప్రభుత్వం లో సుపరిపాలన కొనసాగుతున్నందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వంలో యువతకు భవిష్యత్తులో కూటమీ ప్రభుత్వం ఒక బంగారు బాటను ఏర్పాటు చేస్తుందని, అదేవిధంగా యువతా కూడా మంచి నడవడిక తో మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవాలి కుటుంబానికి బాసటగా నిలవాలని, యువత సమాజంలో కీలకంగా తన బాధ్యతను. గుర్తెరిగి ముందు వెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో.. సంజీవ రాయుడు, శివ శేఖర్,చిన్న, విష్ణు,రమణ,బాషా తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ హయంలో రాజధాని , పోలవరం నిర్మాణం గాలికొదిలేశారు..

**ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టించి ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.**

**త్వరలో రైతు ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ**

**ఇంటింటికి కూటమి పాలనలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**





**నంద్యాల.. జులై 05 (రిపబ్లిక్ న్యూస్)** గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని , పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిగా గాలికి వదిలేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు విమర్శించారు.ఈ సందర్భంగా నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామంలో మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి గారి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు కలసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. స్వయంగా ప్రజలని సమస్యలను అడిగి తెలుసుకోని మై టిడిపి ఆప్ నందు నమోదు చేయడం జరిగింది అలాగే అధికారులకు కూడా సమస్యలను వివరించి త్వరలో పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కొత్తపల్లె కి విచ్చేసిన మంత్రి , ఎంపీ , నంద్యాల పరిశీలకులకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ముందుగా గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారని . కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని , పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు . అంతే కాకుండా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు మంజూరు చేశారని తెలిపారు. అంతేకాకుండా 3 వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కుతుందని తెలిపారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు అన్నారు . అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. మరో 20 ఏళు రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలని చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తెలియజేస్తామని తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి పాలన సాగిందని అన్నారు. అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివృద్ధి జరుగుతుందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుతుందన్నారు.నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి వైపు నడిపించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పార్టీ కోసం బాగా కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### "నంద్యాల పట్టణంలోని 9వ వార్డు గుడిపాటిగడ్డ నందు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షులు

# మల్లెల రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్





**నంద్యాల.. జులై..05 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏడాది పాలన విజయాలను వివరిస్తూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నంద్యాల 9 వార్డు లో వార్డు టిడిపి ఇంచార్జ్ చెన్నం శెట్టి శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన



కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ తో కలిసి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి జరుగుతున్న కృషిని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పరి సురేష్ , కామిని మల్లికార్జున , సింహాద్రి ,సురేష్ బాబు ,పెద్ద మురళి , శంకర్ ,మాచా సురేష్ ,బోయ రామకృష్ణ , మిడత మురళి తదితరులు తెలుగుదేశం నాయకులు వార్డు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com